నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
III
పోటీపరీక్షల ప్రత్యేకం
బుధవారం 25 అక్టోబర్ 2023

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుల పదవీ కాలం ఎంత?

మూడేళ్లు

అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా (ఏజీ) నియామకం, విధుల గురించి ఏ ఆర్టికల్ తెలియజేస్తుంది?

ప్రకరణ 76

సొలిసిటర్ జనరల్‌ను ఏజీకి సహాయకారిగా ఎవరు నియమిస్తారు?

క్యాబినెట్ నియామకాల కమిటీ సిఫారసులపై రాష్ట్రపతి

# సిమ్లిపాల్ బయోస్పియర్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది?




**అక్టోబర్ 20 తరువాయి**

**46. లాలాజలంలోని ఎంజైమ్?**
1) ట్రిప్సిన్ 2) పెప్సిన్
3) లైపేజ్ 4) టయలిన్

**47. శ్వాసక్రియలో ఏ ప్రక్రియ వల్ల ఎక్కువ శక్తి జనిస్తుంది?**
1) క్రెబ్స్ వలయం 2) ఎలక్ట్రాన్ రవాణా
3) గ్లైకాలసిస్ 4) పులియడం

**48. జ్ఞాపకశక్తి, నియంత్రిత కదలికలను నియంత్రించే మానవ మెదడు భాగం?**
1) మస్తిష్కం 2) అనుమస్తిష్కం
3) మజ్జాముఖం 4) పాన్స్‌వెరోలి

**49. కింది వాటిని జతపరచండి?**
1) మూత్రం ద్వారా రక్తం ఎ) డయాబెటిస్ ఇన్‌సిపిడిస్
2) మూత్రం ద్వారా గ్లూకోజ్ బి) అల్బుమిన్యూరియా
3) అధిక మూత్ర ఉత్పత్తి సి) హెమటూరియా
4) మూత్రం ద్వారా ప్రొటీన్లు డి) డయాబెటిస్ మిల్లిటస్
1) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
3) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
4) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి

**50. కింది వాటిలో సరైన అంశాన్ని గుర్తించండి?**
1) ఎర్రరక్తకణాలను ల్యూకోసైట్లు అంటారు
2) మానవుడి ఎర్ర రక్తకణాలు పుటాకారంగా, కేంద్రక సహితంగా ఉంటాయి
3) తెల్లరక్త కణాలను ఎరిత్రోసైట్లు అంటారు
4) మానవుని రక్తంలో ప్లాస్మా, ఎర్రరక్త కణాలు, తెల్లరక్తకణాలు, రక్త ఫలకికలు ఉంటాయి

**51. సాధారణంగా గర్భిణుల్లో లోపించేది?**
1) సోడియం, కాల్షియం
2) ఇనుము, సోడియం
3) కాల్షియం, ఇనుము
4) మెగ్నీషియం, ఇనుము

**52. మానవ శరీరంలో మాస్టర్ గ్రంథి?**
1) థైరాయిడ్ గ్రంథి 2) అడ్రినల్ గ్రంథి
3) థైమస్ గ్రంథి
4) పిట్యూటరీ గ్రంథి

**53. కీళ్లనొప్పులకు కారణం?**
1) సైనోవియల్ ద్రవం అధికం కావడం వల్ల
2) సైనోవియల్ ద్రవం తగ్గడం వల్ల
3) ఎముక కొనను కప్పి ఉండే మృదులాస్థి అరిగిపోవడం వల్ల
4) 2, 3

**54. కింది వాటిలో సరికాని వాటిని గుర్తించండి?**
1) దీర్ఘదృష్టిని నివారించడానికి కుంభాకార కటకాన్ని వాడతారు
2) ప్రెస్ బయోపియా ద్వినాభి కటకాలతో ఈ లోపాన్ని సరిచేయవచ్చు
3) ఆస్టిగ్మాటిజం స్థూపాకార కటకంతో ఈ లోపాన్ని సరిచేయవచ్చు
4) స్ట్రాబిన్ మస్ పుటాకార కటకంతో ఈ లోపాన్ని సరిచేయవచ్చు

**55. స్త్రీలలో మొదటిసారి రుతుక్రమం ప్రారంభం కావడం?**
1) మెనోపాజ్ 2) మెనార్కె
3) డయాపాజ్ 4) ఎండోపాజ్

**56. కింది వాటిలో సరైంది ఏది?**
ఎ) మిజిల్స్ వ్యాధికారక వైరస్ వెరిసెల్లా వైరస్
బి) మంప్స్ వ్యాధికి కారణమైన వైరస్ పారామిక్సో వైరస్
1) ఎ 2) బి 3) ఎ, బి
4) పైవేవీకావు

**57. గొంగళి పురుగు అనేది?**
1) కీటకాల సరూపశాబకం
2) కీటకాల లార్వా
3) కీటకాల ప్యూపాదశ
4) అనెలిడాకు చెందిన జీవి

**58. ఆహారంగా ఉపయోగపడే కాలీఫ్లవర్ అనేది ఒక?**
1) పత్రాల సముదాయం
2) రసయుత పుష్ప విన్యాసం
3) ఫలవంతమైన పుష్పాలు ఉండే శాఖ
4) భూగర్భ కాండ రూపాంతరం

**59. కింది వాటిలో కాంతి రసాయనిక చర్యకు ఉదాహరణ?**
1) కిరణజన్య సంయోగక్రియ
2) శ్వాసక్రియ
3) ప్రొటీన్ సంశ్లేషణ
4) ఎంజైమ్ సంశ్లేషణ

**60. మైటోకాండ్రియా శ్వాసక్రియ సంబంధ చర్యలు జరిగి ఏర్పడిన ఏటీపీలను కింది ఏ పేరుతో పిలుస్తారు?**
1) ఎలక్ట్రాన్ వాహకాలు
2) శక్తి నాణాలు
3) ప్రొటీన్ వాహకాలు
4) శక్తి ప్యాకెట్‌లు

**61. నిశ్చిత వాక్యం(ఎ): భాస్వరాన్ని నీటిలో నిల్వ చేస్తారు.**
కారణం (ఆర్): పొడి గాలిలో అది మండుతుంది.
1) 'ఎ', 'ఆర్' రెండూ సరైనవి 'ఎ'కు 'ఆర్' సరైన వివరణ
2) 'ఎ', 'ఆర్' రెండూ సరైనవి 'ఎ'కు 'ఆర్' సరైన వివరణ కాదు
3) 'ఎ', సరైంది 'ఆర్' సరైంది కాదు
4) 'ఎ', సరైంది కాదు 'ఆర్' సరైంది

**62. నీటిలో దేని గాఢత 3 పీపీఎం కంటే ఎక్కువగా ఉంటే ఫ్లోరోసిస్ వ్యాధి (ఎముకలు వంకర్లు తిరగడం, పళ్లు పసుపు రంగులోకి మారతాయి)?**
1) ఫ్లోరైడ్ 2) క్లోరైడ్
3) అయోడైడ్ 4) బ్రోమైడ్

**63. కింది వాటిని జతపరచండి?**
ఎ) ఫొటో విద్యుత్ ఫలితం 1) ఐన్‌స్టీన్
బి) ఎలక్ట్రాన్ ద్వంద్వ స్వభావం 2) డీబ్రోగ్లీ
సి) అనిశ్చితత్వ సూత్రం 3) హైసన్ బర్గ్
డి) కేంద్రకం 4) రూథర్‌ఫర్డ్
1) ఎ-2, బి-2. సి-4, డి-3
2) ఎ-4, బి-1. సి-2, డి-3
3) ఎ-1, బి-2. సి-3, డి-4
4) ఎ-4, బి-2. సి-3, డి-1

**64. అత్యంత శక్తిమంతమైన విద్యుదయస్కాంత వికిరణ కణాలు ఏవి?**
1) α 2) β 3) γ 4) రేడియో

**65. కింది వాటిలో ఏ ధర్మం గ్రూప్‌లలో పై నుంచి కిందికి పోయిన కొద్దీ తగ్గుతుంది?**
1) పరమాణు వ్యాసార్థం
2) రుణ విద్యుదాత్మకత
3) ధన విద్యుదాత్మకత
4) లోహ స్వభావం

**66. ఉత్ప్రేరకం అనే రసాయనిక పదార్థం?**
1) చర్యను జరుపుతుంది
2) చర్యావేగాన్ని మార్చదు
3) చర్యావేగాన్ని మారుస్తుంది
4) చర్య జరగకుండా అడ్డుకుంటుంది

**67. ఆమ్లం బలం దేనిపై ఆధారపడి ఉంటుంది?**
1) ఆమ్ల గాఢత
2) $H^+$ అయాన్ల గాఢత
3) $H^-$ అయాన్ల గాఢత
4) ఆయాన్ల తటస్థీకరణం కోసం ఉపయోగించే క్షారాల సంఖ్య

**68. కాంతి కాలుష్యం అంటే?**
1) రాత్రివేళల్లో పెద్దపెద్ద నగరాలను ఆవహించి ఉండే కాంతి పుంజం
2) ఫ్రియాన్ల వల్ల కలుషితమైన కాంతి
3) అడవులు మండటం వల్ల వెలువడే కాంతి
4) వాహనాల లైట్ల వల్ల వెలువడే కాంతి

**69. దృఢంగా ఉండే అలోహం?**
1) ప్లాటినం 2) బంగారం
3) వెండి 4) డైమండ్

**70. కింది వాటిని జతపరచండి?**
ఎ) బ్రష్‌లు 1) నైలాన్ -6,6
బి) చేతి సంచులు 2) పీవీసీ
సి) బొమ్మలు, ప్లాస్టిక్ పాత్రలు 3) అధిక సాంద్రత పాలిథీన్ (హెచ్‌డీపీఈ)
డి) పాలప్యాకెట్లు రెయిన్ కోట్లు 4) అల్ప సాంద్రత పాలిథీన్ (ఎల్‌డీపీఈ)
1) ఎ-1, బి-2. సి-3, డి-4
2) ఎ-4, బి-2. సి-3, డి-4
3) ఎ-2, బి-4. సి-1, డి-3
4) ఎ-1, బి-4. సి-3, డి-2

**71. వర్చువల్ వాటర్ అంటే**
1) ఒయాసిస్సుల్లో నీరు
2) చముదు బావుల్లోని నీరు
3) వస్తువులు, పంటల ఉత్పత్తిలో వినియోగించిన నీటి పరిమాణం
4) మనిషి లేదా జంతు శరీరంలో ఉండే నీటి పరిమాణం

**72. లిక్విడ్ నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థం?**
1) ఇంధనం 2) ఎరువులు
3) సబ్బులు 4) ప్లాస్టిక్

**73. ఫొటో ఫిల్మ్‌పై ఉపయోగించే రసాయనం ఏది?**
1) సోడియం సల్ఫేట్ 2) సిల్వర్ క్లోరైడ్
3) సిల్వర్ బ్రోమైడ్
4) సిల్వర్ అయొడైడ్

**74. గాలి లేకుండా (ఎనరోబిక్) బయోగ్యాస్ ప్లాంట్లు నుంచి విడుదలయ్యే,మండే స్వభావం గల వాయువులేవి?**
1) మీథేన్
2) కార్బన్ మోనాక్సైడ్
3) హైడ్రోజన్ 4) 1, 2

**75. సూపర్ ఫాస్ఫేట్ ఆఫ్‌లైమ్ అనేది ఒక?**
1) నత్రజని, ఎరువు
2) ఫాస్ఫాటిక్ ఎరువు
3) పొటాషియం ఎరువు
4) కాల్షియం ఎరువు

**76. ఇండియా పాకిస్థాన్‌ల మధ్య సరిహద్దు రేఖ?**
1) రాడ్‌క్లిఫ్ రేఖ 2) డ్యూరాండ్ రేఖ
3) మాజినాట్ రేఖ 4) మెక్‌మోహన్ రేఖ

**77. కింది వివరణను చదవండి?**
ఎ) భారతదేశ ఉత్తర, దక్షిణాల మధ్య పొడవు 3,241 కి.మీ
బి) భారతదేశ తూర్పు, పడమరల మధ్య వెడల్పు 2,933 కి.మీ
సి) ప్రపంచంలో 2వ అతి పెద్ద ద్వీపకల్పం భారత్
**సరైన దాన్ని గుర్తించండి?**
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**78. కింది వాటిలో సరికానిది ఏది?**
1) రెండు నదుల మధ్య ఉన్న మైదాన ప్రాంతం-డోబ్
2) ఆరావళి పర్వతాలకు తూర్పున ఉన్న పీఠభూమి- మాళ్వా పీఠభూమి
3) ఆరావళి పర్వతాల్లో ఎత్తైన శిఖరం – గురుశిఖర్
4) హిమాద్రి హిమాలయాలను హిమాలయ పర్వత పాదాలు అని పిలుస్తారు

**79. సిమ్లిపాల్ బయోస్పియర్ రిజర్వు ఏ రాష్ట్రంలో ఉంది?**
1) తమిళనాడు 2) ఒడిశా
3) అసోం 4) గుజరాత్

**80. కింది వివరణలను చదవండి.**
ఎ) శీతాకాలంలో పశ్చిమ ఆటంకాల వల్ల ఉత్తర భారతదేశానికి వర్షపాతం చేకూరుతుంది
బి) ఈశాన్య రుతుపవనాలు తమిళనాడుకు వర్షపాతాన్నిస్తాయి
సి) భారతదేశానికి ఈశాన్య రుతుపవనాల వల్ల అధిక వర్షపాతం లభిస్తుంది
**వీటిలో సరైన వివరణలు ఏవి?**
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**81. ఏ వన్యప్రాణుల అభయారణ్యం భారతదేశంలోని అతిపెద్ద పులుల రక్షిత ప్రాంతం?**
1) కోరింగా వన్యప్రాణి అభయారణ్యం
2) కౌండిన్య వన్యప్రాణి అభయారణ్యం
3) పులికాట్ వన్యప్రాణి అభయారణ్యం
4) నాగార్జునసాగర్- శ్రీశైలం వన్యప్రాణి అభయారణ్యం

**82. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఎప్పుడు చేపట్టారు?**
1) 2009 జూన్ 29
2) 2009 ఆగస్టు 29
3) 2009 అక్టోబర్ 29
4) 2009 నవంబర్ 29

**83. ఏ ప్రాజెక్ట్ నీటిని భారతదేశం, నేపాల్ దేశాలు పంచుకుంటున్నాయి?**
1) భాక్రానంగల్ 2) హీరాకుడ్
3) రామ్‌గంగా 4) కోసి

**84. కింది వాటిని జతపరచండి.**
1) ఐసొల్టు శిలలు ఎ) పర్వత నేల
2) గ్రానైట్ శిలలు బి) లాటరైట్ నేల
3) కొండవాలు సి) నల్ల నేల
4) కొండలోయ డి) ఎర్ర నేల
1) 1-సి, 2-డి. 3-బి, 4-ఎ
2) 1-ఎ, 2-బి. 3-సి, 4-డి
3) 1-డి, 2-సి. 3-ఎ, 4-బి
4) 1-డి, 2-సి. 3-బి, 4-ఎ

**85. మొక్కజొన్న పంటసాగు విస్తీర్ణం ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది?**
1) మధ్యప్రదేశ్ 3) రాజస్థాన్
3) ఉత్తరప్రదేశ్ 4) హిమాచల్‌ప్రదేశ్

**86. కోలార్ బొగ్గు గనులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1) తమిళనాడు 2) తెలంగాణ
3) మధ్యప్రదేశ్ 4) కర్ణాటక

**87. కింది వాటిలో సరికాని దాన్ని గుర్తించండి?**
1) 1937లో అల్యూమినియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను జాయక్‌నగర్ దగ్గర ఏర్పాటు చేశారు
2) భిలాయ్ ఇనుము-ఉక్కుకర్మాగారానికి బొగ్గు బొకారో గనుల నుంచి సరఫరా అవుతుంది
3) విశ్వేశ్వరయ్య ఇనుము-ఉక్కు కర్మాగారానికి ముడి ఇనుము బాబబుడాన్ కొండల నుంచి సరఫరా అవుతుంది
4) బొకారో ఇనుము-ఉక్కు కర్మాగారానికి సున్నపురాయి పలమావు గనుల నుంచి సరఫరా అవుతుంది

**88. మనదేశంలో మొట్టమొదటిసారిగా(1897) విద్యుచ్ఛక్తి ఏ ప్రాంతంలో ప్రారంభమైంది?**
1) శివసముద్రం 2) డార్జిలింగ్
3) తాల్చేర్ 4) నంగల్

**89. కింది వాటిలో సరికానిది ఏది?**
1) నారజ్ జలవిద్యుత్ కేంద్రం–ఒడిశా
2) కదనా విద్యుత్ పథకం – మహారాష్ట్ర
3) పాపనాశనం జల విద్యుత్ కేంద్రం – తమిళనాడు
4) మయూరాక్షి విద్యుత్ పథకం – పశ్చిమ బెంగాల్

**90. కింది ప్రధాన ఓడరేవులను ఉత్తరం నుంచి దక్షిణానికి అమర్చండి?**
1) ట్యూటికోరన్, చెన్నై, ఎన్నోర్, పారాదీప్
2) చెన్నై, ట్యూటికోరన్, ఎన్నోర్, చెన్నై
3) పారాదీప్, ఎన్నోర్, ట్యూటికోరన్, చెన్నై
4) పారాదీప్, ఎన్నోర్, చెన్నై, ట్యూటికోరన్

**91. ముల్కీ ఉద్యమం సందర్భంగా సిటీ కాలేజీ సంఘటన ఎప్పుడు జరిగింది?**
1) 1952 సెప్టెంబర్ 2
2) 1952 సెప్టెంబర్ 3
3) 1952 సెప్టెంబర్ 4
4) 1952 సెప్టెంబర్ 7

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 46-4 | 47-2 | 48-2 | 49-1 |
| 50-4 | 51-3 | 52-4 | 53-4 |
| 54-4 | 55-2 | 56-2 | 57-2 |
| 58-2 | 59-1 | 60-2 | 61-1 |
| 62-1 | 63-3 | 64-3 | 65-2 |
| 66-3 | 67-2 | 68-1 | 69-4 |
| 70-1 | 71-3 | 72-3 | 73-3 |
| 74-4 | 75-2 | 76-1 | 77-2 |
| 78-4 | 79-2 | 80-1 | 81-4 |
| 82-4 | 83-4 | 84-3 | 85-3 |
| 86-4 | 87-2 | 88-2 | 89-2 |
| 90-4 | 91-2 | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ 9652578639